క్లుప్తంగా

లక్కీ డ్రా విజేతకు కారు అందజేత



కారు తాళం చెవి అందజేస్తున్న ఎస్పీటీ మార్కెట్ ట్రస్టు ఫౌండర్ చంద్రయ్య

నల్లగొండ టౌన్: పట్టణంలోని ఎస్పీటీ మార్కెట్ 35వ వార్షికోత్సవం సందర్భంగా లక్కీ డ్రా ద్వారా గెలుపొందిన నార్కట్‌పల్లికి చెందిన రంగా దేశసాయికి సోమవారం ఎస్పీటీ మార్కెట్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ చిలువేరు చంద్రయ్య కారు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు మిరియాల సోమయ్య, ఉపాధ్యక్షులు రాపోలు శ్రీనివాసులు, మిర్యాల పర్వతాలు, మిరియాల రంగయ్య, పెండెం వీరాంజనేయులు, మిరియాల సత్యనారాయణ, గంజి వెంకటేశం, విష్ణు, సంగిశెట్టి నరసింహ, సూరెపల్లి శ్రీనివాసులు, పెద్ది భిక్షం, రాపోలు వెంకటేశం, గంజి హనుమంతు, పున్న కృష్ణ పాల్గొన్నారు.

సైకిల్ బహూకరణ



విద్యార్థినికి సైకిల్ అందజేస్తున్న రంగారెడ్డి

చిట్యాల: ఏపూరు ప్రాథమిక పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఐదో తరగతి విద్యార్థిని ఎండీ.ఆసియాకు స్వాతంత్ర్య సమరయోధుడు గుమ్మి చిన్నబక్కారెడ్డి భార్య జంగమ్మ స్మారకార్థం ఆమె కుమారులు గుమ్మి నర్సిరెడ్డి, రంగారెడ్డి సోమవారం సైకిల్ అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు గరిషె అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఉపాధ్యాయులు వి.కృష్ణ, బి.నమఃశివాయ, సరిత, అనసూయ, మాజీ ఉప సర్పంచ్ సురిగి లింగస్వామి, పద్మ లింగస్వామి, వెంకటేశం పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుడు మృతి

చిట్యాల: వెలిమినేడు గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు మెరుగుమళ్ళ శంకరయ్య (56) సోమవారం విధులు నిర్వహిస్తూ గుండెపోటుకు గురై మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నారు. శంకరయ్య మృతదేహాన్ని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, చిట్యాల ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి తాటికొండ లింగస్వామి, జీపీ కార్మికులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గ్రామపంచాయతీకి స్థలం విరాళం



స్థలం పత్రాలు అందజేస్తున్న చొక్కారావు

తిప్పర్తి : మండలంలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో గ్రామానికి చెందిన డ్వాబ్ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు సుమారు రూ.6 లక్షల విలువ గల తన స్థలాన్ని గ్రామ పంచాయతీకి విరాళంగా అందజేశారు. సోమవారం స్థలం తాలూకు పత్రాలను గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి ప్రసన్నలక్ష్మికి అందజేశారు. ఈ సందర్భంగా చొక్కారావు మాట్లాడుతూ తన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని తల్లిదండ్రులు పొనుగోటి మంగమ్మ–వీరయ్య జ్ఞాపకార్థం గ్రామ పంచాయతీకి విరాళంగా ఇచ్చానని తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ

కనగల్: మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్‌లో కనగల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం నల్లగొండ డీఎస్పీ కే శివరాంరెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేసి జరిమానా విధించారు. కార్యక్రమంలో చండూర్ సీఐ కే ఆదిరెడ్డి, ఎస్ఐ పి.విష్ణుమూర్తి, కానిస్టేబుళ్లు రషీద్ ఖాన్, బురానోద్దీన్, దస్తగిరి, సైదులు, రమేష్ గౌడ్, నరసింహ, బేబీ షాలిని, మోహన్ బాబు, జానయ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

మర్రిగూడ : ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుందని ఎంఈఓ బిట్టు శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాంరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులకు మర్రిగూడ హైస్కూల్‌లో విద్యాబోధన, మౌలిక వసతులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎంలు కళా శ్రీనివాస్, అంజయ్య, ఉపాధ్యాయులు లెంకలపల్లి వెంకటేశ్వర్లు, రత్న కుమారి పాల్గొన్నారు.

రైతు వేదికల నిర్వహణపై పట్టింపేది !

- నిధులు విడుదల చేయని ప్రభుత్వం
- వ్యవసాయ అధికారులపైనే భారం



జి యడవల్లి రైతువేదిక

కనగల్ : వ్యవసాయంలో రైతులకు మెరుగైన సలహాలు, సూచనలు అందిస్తూ ఆధునిక శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో గత ప్రభుత్వం రైతువేదికల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కనగల్ మండలంలోని చినమాదారం, కనగల్, పగిడిమర్రి, జి యడవల్లి, చర్లగౌరారం గ్రామాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి రైతు వేదికలు నిర్మించారు. రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి మంగళవారం రైతులకు హైదరాబాద్ కేంద్రం నుంచి శాస్త్రవేత్తలు సూచనలు అందిస్తున్నారు.

30 నెలలుగా విడుదల కాని నిధులు..

కనగల్ మండలంలో 5000 ఎకరాలకు ఒక్కో వ్యవసాయ క్లస్టర్ చొప్పున ఒక రైతు వేదిక నిర్మించారు. మొదట్లో ఒక్కో రైతు వేదిక నిర్వహణకు నెలకు రూ.9000 చొప్పున విడుదల చేశారు. కానీ 30 నెలల నుంచి రైతు వేదికలకు నిధులు మంజూరు కాకపోవడంతో నిర్వహణ భారంగా మారింది. ప్రతి నెల నిర్వహణ ఖర్చులు సంబంధిత ఏఓ, ఏఈఓలే భరించాల్సి వస్తోంది.

సిబ్బంది కరువు..

రైతు వేదికల్లో అవసరమైన సిబ్బందిని ప్రభుత్వం నియమించలేదు. కనీసం అటెండర్లు కూడా లేకపోవడంతో ఏఓ, ఏఈఓలే నిర్వహణ చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్ బిల్లు, నీటి వసతి, శుభ్రత, నైట్ వాచ్‌మెన్, స్టేషనరీ, శిక్షణ కార్యక్రమాలకు అధికారులే ఖర్చులు భరించాల్సి వస్తోంది. మరుగుదొడ్లు, మూత్రశాలలు కూడా నిరుపయోగంగా మారాయి. ఉన్నతాధికారులు స్పందించి నిర్వహణ నిధులు విడుదల చేసి రైతు వేదికల్లో కనీస వసతులు కల్పించడంతోపాటు సిబ్బందిని నియమించాలని రైతులు కోరుతున్నారు.

సొంతంగా చెల్లిస్తున్నాం



రైతువేదికల నిర్వహణ కోసం ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదు. దీంతో రైతు అవగాహన సదస్సులు నిర్వహించే సమయంలో ఆర్థిక భారం మాపై పడుతోంది. దీంతోపాటు విద్యుత్, తాగు నీటి బిల్లులు, స్వీపర్ ఖర్చులకు సొంతంగా చెల్లించాల్సి వస్తోంది.

–బిజివాడ అమరేందర్‌గౌడ్
మండల వ్యవసాయ అధికారి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి



నార్కట్‌పల్లి : శాపల్లిలో ఐకేపీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం



కనగల్: ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఆర్డీఓ శేఖర్ రెడ్డి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం మండలంలోని అయిటిపాముల, కురుమర్తి, చెర్వుఅన్నారం, ముత్యాలమ్మగూడెం, మునుకుంట్ల, ఈదులూరు, నారెగూడెం, పరడ గ్రామాల్లో ఐకేపీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అదేవిధంగా పీఏసీఎస్ ఆధ్వర్యంలో కట్టంగూర్, బొల్లేపల్లి, పందెనపల్లి, కల్మెర, అయిటిపాముల, దుగినవెల్లి, గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులమాధవరెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో తేలువారిగూడెం, తొట్లవారిగూడెం గ్రామాల్లో ఏర్పాటు చేసిన పీపీసీ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయా కార్యక్రమంలో తహసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాష్‌రావు, ఏఓ గిరిప్రసాద్, పీఏసీఎస్ సీఈఓ బండ మల్లారెడ్డి, ఏపీఎం సైదులు, మాజీ జెడ్పీటీసీలు సుంకరబోయిన నర్సింహ, మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు గుండు పరమేశ్, బండారు కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, ఎఫ్‌పీఓ చైర్మన్ సైదమ్మ, రమేష్ పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని అమ్మనబోలు, అక్కెనపల్లి, పల్లెపహాడ్, బెండల్‌పహాడ్, నక్కలపల్లి, శాపల్లి, జువ్విగూడెం, తొండల్‌వాయి, నెమ్మాని, చౌడంపల్లి, బి.వెల్లంల, జౌరవాణి, కొండపాకగూడెం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఉమేష్, ఏపీఎం శ్రీదేవి, ఆర్ఐ తరుణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య పాల్గొన్నారు.

కనగల్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి రైతులు మద్దతు ధర పొందాలని డీఆర్డీఓ ఎర్రబెల్లి శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చర్లగౌరారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఓ అమరేందర్ గౌడ్, ఆర్టీఏ మెంబర్ రాజారెడ్డి, రేణుకా ఎల్లమ్మ ఆలయ చైర్మన్ చిదేటి వెంకట్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ గోలి జగాల్ రెడ్డి, ఏపీఎం సంకు హరి పాల్గొన్నారు. అదేవిధంగా వేమిరెడ్డిగూడెం, లింగాలగూడెం, రేగట్టె, బోయినపల్లి గ్రామాల్లో అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.

తిప్పర్తి : మండలంలోని దుప్పలపల్లి, అంతయ్యగూడెం గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డితో కలిసి మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ సోమవారం ప్రారంభించారు. అదేవిధంగా యర్రగడ్డలగూడెం, పజ్జూరు, తానేదార్‌పల్లి, మామిడాల గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల సమాఖ్య అధ్యక్షురాలు సునిత ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో తహసీల్దార్ పరుశురాములు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఏపీఎం శ్రీదేవి, నాయకులు పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, మోయిజ్, కిన్నెర అంజి, అంబేడ్కర్, వనపర్తి శ్రీరాములు పాల్గొన్నారు.

చండూరు : మండల పరిధిలోని కస్తాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఎంపీడీఓ బండారు యాదగిరి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కోడి సుష్మవెంకన్న, జిల్లా సహకార మానిటరింగ్ అధికారి జ్యోతిర్మయి, డిప్యూటీ తహసీల్దార్ నిర్మల, మాజీ ఎంపీటీసీ వనజ, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు మేకల సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం



నల్లగొండ టౌన్ : జడ్జి దీప్తిని సన్మానిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది



నల్లగొండ టూటౌన్ : అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టూటౌన్ : మహిళలు తమ ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కామినేని మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బాబాసాహెబ్ కూడలి, డాక్టర్ రత్న బాలరాజు అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో పానగల్ అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లి ఆరోగ్యం, గర్భాధారణ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహార లోపం, రక్తహీనత, తక్కువ బరువుతో జననం లాంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో సూపరిండెంటెంట్ పి.వి.రామమోహన్, డాక్టర్ మారుతి శర్మ, డాక్టర్ లూథర్, అంగన్‌వాడీ టీచర్ విజయకుమారి, డాక్టర్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఐఎంఏ నల్లగొండ–పీడియాట్రిక్ అకాడమి నల్లగొండ, గైనకాలజికల్ సొసైటీ ఆధ్వర్యంలో దేవరకొండ రోడ్డులోని సందీప్ పాఠశాలలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ దామెర యాదయ్య, పీడియాట్రిక్ అకాడమి అధ్యక్షుడు డాక్టర్ సుధాకర్, హెచ్‌పీవీ యాక్సిస్ కోఆర్డినేటర్ వసంతకుమారి, గైనకాలజికల్ అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ మంజుల, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ రమేష్, రాజేశ్వరి, శ్రీనివాసరావు, దైవాదీనం, శ్రీకాంత్‌వర్మ, సత్యనారాయణరెడ్డి, పాల్గొన్నారు. అదేవిధంగా మెడికల్ కళాశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించి మధురానగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవాణి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర, అసిస్టెంట్ ప్రొఫెసర్లు భాగ్యరేఖ, శ్వేత, మధులత, స్వామి, నాగలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు. పానగల్ అర్బన్ హెల్త్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.దీప్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమెను వైద్యులు సన్మానించారు. సూర్యశిల్ప, హెచ్ఈ అనసూయ, సీఓ భిక్షం, ఏఎన్ఎం మంజుల, శిరీష, అనిత, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు వైద్య పరీక్షలు

నకిరేకల్ : ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండలంలోని తాటికల్ లయన్స్ వృద్ధాశ్రమంలో లయన్స్, నవ్య క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని నకిరేకల్ సివిల్ జడ్జి మంజుల సూర్యావర్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షుడు ప్రకాష్‌రావు, రమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రతినిధులు రాంమోహన్‌రావు, సూర్యచంద్రరావు, శివకోటి ఆంజనేయులు రఘునమ్మ, యల్లపురెడ్డి యాదగిరిరెడ్డి, సూర్యకుమార్, నారాయణరెడ్డి, కందాల పాపిరెడ్డి, ప్రభాకర్‌రావు, మునీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

‘బీజేపీతోనే దేశాభివృద్ధి’

నల్లగొండ టూటౌన్ : బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి అన్నారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నల్లగొండ పట్టణంలోని శివాజీనగర్‌లో పార్టీ జెండాను ఆయన ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పల్లెబోయిన శ్యాంసుందర్, దాసరి సాయి, ఆగు రాజు, కిషన్, నీరజ, భవాని, మణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

11 వాహనాలు సీజ్

చండూరు : నంబర్ ప్లేట్ లేకుండా వినియోగిస్తున్న 11 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేశామని చండూరు ఎస్ఐ వెంకన్న తెలిపారు. సోమవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తుండగా 11 ద్విచక్ర వాహనాలతోపాటు బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ఈ డ్రైవ్‌లో సిబ్బంది నరేందర్, స్వర్ణానాయక్, నరేష్ పాల్గొన్నారు.

సీపీఐ, కాంగ్రెస్ నాయకుల సంబరాలు



ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

మునుగోడు: సీపీఐకి చెందిన ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం సోమవారం ప్రమాణ స్వీకారం చేయడంపై మండలంలోని సీపీఐ, కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మునుగోడులోని అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరిపారి వెంకటేశ్వర్లు, మునుగోడు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న, జిట్టగోని యాదగిరి, కురుమర్తి ముత్తయ్య, దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్‌గౌడ్, గజ్జ కిషన్, బండారి శంకర్, చాపల విప్లవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సత్యంకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

ఎమ్మెల్సీగా ఎన్నికై సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన నెల్లికంటి సత్యంను మునుగోడు మండలంలోని పలువురు సీపీఐ, కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శాసన మండలిలో ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

బార్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న అధ్యక్షుడు అనంతరెడ్డి

రామగిరి (నల్లగొండ) : నల్లగొండ బార్ అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం ప్రమాణ స్వీకారం చేసింది. వారితో ఎన్నికల అధికారులు గుండె వెంకటేశ్వర్లు, ఏ.వెంకట్‌రెడ్డి, సయ్యద్ జమీల్ ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా కట్ట అనంతరెడ్డి, జనరల్ సెక్రెటరీగా మందా నగేష్, ఉపాధ్యక్షులుగా ఎం.నాగిరెడ్డి, పేరుమల్ల శంకర్, ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పాత కమిటీ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ ఫిరోజ్, కోశాధికారి నగేష్, గేమ్స్ సెక్రటరీ నాగార్జున శివప్రసాద్, కల్చరల్ సెక్రటరీ బి.వెంకన్న, లైబ్రరీ సెక్రెటరీ బి.మధు, ఈసీ మెంబర్లు, సిరిగిరి వెంకట్‌రెడ్డి, గోలి మధుసూదన్‌రెడ్డి, నేతి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



భూపతి వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న నాయకులు

శాలిగౌరారం: భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన జైబాపు.. జైభీం.. జైసంవిధాన్ కార్యక్రమానికి మండల కోఆర్డినేటర్‌గా నియమితులైన భూపతి వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమంతోపాటూ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి గూని వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు ఎర్ర చైతన్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల మధ్య వాగ్వాదం

భూపతి వెంకటేశ్వర్లు సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలోని వర్గ విభేదాలు బయటపడ్డాయి. వేదికపై డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి వర్గీయుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. కార్యకర్తలు రెండు వర్గాలుగా విడిపోయి తీవ్రస్థాయిలో వాగ్వాదాలు చేసుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డితోపాటూ ముఖ్య నాయకులు ఇరువర్గాలకు సర్దిచెప్పేందుకు ప్రయత్నిస్తుండగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి వేదిక దిగి తన వర్గీయులతో కలిసి వెళ్లిపోయారు. దీంతో కార్యక్రమం మధ్యలోనే ముగిసింది.

సమస్యలు పరిష్కరించాలని కార్మికుల ధర్నా



నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు



కట్టంగూర్ : ధర్నా చేస్తున్న జీపీ కార్మికులు

రామగిరి(నల్లగొండ): గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మండలం స్పెషల్ ఆఫీసర్ సయ్యద్ ముస్తాక్ అహ్మద్ ఖాద్రి, ఎంపీడీఓ వెంకట్ రెడ్డికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ హామీలు అమలు చేయకుంటే గ్రామపంచాయతీ కార్మికులు ఈ నెల 19వ తేదీ తర్వాత సమ్మెలోకి వెళ్లనున్నారని తెలిపారు. సీఐటీయూ మండల కన్వీనర్ పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతెపాక వినోద్‌కుమార్, ఐరిగి ఎల్లేష్ వడ్డేగాని యాదయ్య, చింతకింది భద్రయ్య, కె సైదమ్మ, పోలే భిక్షం, గోవర్ధనచారి, నాగమణి, ఎస్.కె సమీనా, బోగరి సైదులు, నరసింహ, ముత్తయ్య, యాదయ్య, సాయికుమార్, రమేష్, అంజమ్మ, లక్ష్మయ్య, భీమయ్య, సుధాకర్, ఈశ్వర్, మహేష్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల వేతనాలు చెల్లించాలి

చిట్యాల: పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జీపీ కార్మికులు సోమవారం చిట్యాల ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీఓ జయలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్, యాదయ్య, గణేశ్, ప్రేమలత, శంకరయ్య, రేణుక, రాములు, యాదయ్య, వసంత పాల్గొన్నారు.

మర్రిగూడ : పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం మర్రిగూడ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఊరిపక్క లింగయ్య, మైలారం నరసింహ, అమృత, మంజుల, భారతమ్మ, గిరి అలివేలు, పోతరాజు కృష్ణయ్య, ముత్తమ్మ, రమణమ్మ, దుర్గమ్మ, లక్ష్మయ్య, రామచంద్రం, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

చండూరు : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీడీఓ బండారు యాదగిరికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు నాంపల్లి శంకర్, భిక్షమయ్య, మల్లయ్య, సైదులు, నగేష్,రాములు, భిక్షం పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని వినతి

గట్టుప్పల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికులు సోమవారం ఎంపీడీఓ మాధవరెడ్డికి సమ్మె నోటీస్ అందించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సైదులు, బానావత్ సురేష్ నాయక్, సతీష్, యాదయ్య, వెంకటేశం, అంజమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ : మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సోమవారం మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీఓ చలపతికి డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి అంజయ్య, కాసర్ల స్వప్న, పున్నంరాజు వెంకన్న, నర్సింగు శ్రీను, అంజయ్య, వినోద, శంకర్, మధు, ఎల్లమ్మ, మైసయ్య ఉన్నారు.

తిప్పర్తి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు పీపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల పంచాయతీ అధికారి జానయ్యకు సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు గణేశ్, కార్మికులు కంచర్ల జానయ్య, పాలడుగు చంద్రయ్య, సైదులు, శివ, మార్తమ్మ, అంజమ్మ, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన విద్యార్థుల వేషధారణ



శాలిగౌరారం: వివిధ ప్రాంతాల ప్రజల వేషధారణలో విద్యార్థులు

చిట్యాల: పీఎం శ్రీ పథకానికి ఎంపికైన మండలంలోని వెలిమినేడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఏక్ భారత్ –శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రజల వేషధారణలో అలరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.శ్రీనివాస్, ఉపాధ్యాయులు విజయలక్ష్మీ, వనజ, చంద్రకళ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండలంలోని వల్లాల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో సోమవారం ‘ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్’ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మోడల్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు హర్యానా, తెలంగాణ రాష్ట్రాల సంప్రదాయ దుస్తులు ధరించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

మునుగోడు: మండలంలో ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం 15 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అధికారులు ముమ్మరంగా ఏర్పాట్లు చేశారు. వరి కోతలు పూర్తయినప్పటికీ మునుగోడు మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో సోమవారం సాక్షి దినపత్రికలో ధాన్యం కొనుగోళ్ల ప్రారంభించేది ఎప్పుడో ? అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన మండల అధికారులు మంగళవారం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను ఆహ్వానించారు.

సాక్షి ఎఫెక్ట్

చిన్నారులకు వైద్య పరీక్షలు

చిట్యాల: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు సోమవారం మొబైల్ వైద్యుల బృందం వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు శ్రీనివాసులు, గాయత్రి, ఫార్మసిస్ట్ రజిత, ఏఎన్ఎం కవిత, పీఎంఓ అనిల్‌బాబు, అంగన్‌వాడీ టీచర్లు దాడి అరుణ, మమత పాల్గొన్నారు.

ఆకుపచ్చని తోరణాలు





కనగల్ నుంచి చండూరు వెళ్లే ప్రధాన రహదారి, నల్లగొండ పట్టణం నుంచి కనగల్‌కు వెళ్లే రహదారి వెంట చెట్లు ఏపుగా పెరిగి బాటసారులు, ప్రయాణికులకు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. వాహనదారులు ఈ చెట్ల వద్దకు రాగానే కాసేపు సేదదీరుతున్నారు. -కనగల్



నల్లగొండ పట్టణంలోని రామగిరి శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో లక్ష పుష్పార్చనలో పాల్గొన్న భక్తులు